క్లుప్తంగా

ఉచిత వైద్య శిబిరం

కూసుమంచి: మండలంలోని ఎర్రగడ్డతండాలో శనివారం గ్రామానికి చెందిన బానోత్ బుచ్చమ్మ 21వ వర్ధంతిని పురస్కరించుకుని సంస్కృతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డతండాతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొనగా.. వారికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈమేరకు బుచ్చమ్మ కుటుంబసభ్యులను నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రేబిస్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ జాని

తిరుమలాయపాలెం: రేబిస్ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెటర్నరీ డాక్టర్లు జాని, అనూష తెలిపారు. శనివారం ప్రపంచ రేబిస్ డే సందర్భంగా మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, వెటర్నరీ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కుక్క కాటు వలన వచ్చే రేబిస్ వ్యాధిపై తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ పీఓ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల ధ్రువీకరణ పత్రాలు అందజేత



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

ఖమ్మంవన్‌టౌన్: నగరంలోని 25వ డివిజన్‌లో మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సబ్సిడీ పొందిన మహిళలకు శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వడ్డెబోయిన నర్సింహారావు ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో దాసరి పూర్ణ, ప్రధాన కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ, బండారు శ్రీనివాస్, ఏరువా కృష్ణమూర్తి, నోముల శ్రీనివాస్, మైనార్టీ నాయకుడు ఖాజా, ఆర్‌పీ వసంత, డివిజన్ మహిళలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం, రిమాండ్

ఖమ్మంక్రైం: ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిని శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 25న ఖమ్మంలోని పాత బస్టాండ్ వద్ద డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐతో కె.శ్రీను దురుసుగా ప్రవర్తించాడని పేర్కొన్నారు. దీంతో ఖమ్మం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో బీఎన్ఎస్ 312 సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారని తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైరు చోరీ

కూసుమంచి: మండలంలోని హట్యాతండా సమీపాన పలు ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతుకు గురికాగా రైతులు కొత్తవి తీసుకొచ్చారు. వీటిని అమర్చాల్సి ఉండగా, శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఓ ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి అందులోని కాపర్ వైరు ఎత్తుకెళ్లారు. ఘటనపై రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వికసిత్ భారత్‌లో భాగస్వాములు కండి

ఖమ్మం మామిళ్లగూడెం: దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యాన వికసిత్ భారత్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోద్‌రావు కోరారు. నగరంలోని 53వ డివిజన్‌లో బీజేపీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సభ్యత్వాలు నమోదుచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి దనియాకుల వెంకటనారాయణయాదవ్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, బీజేపీ నాయకులు శ్రీజర్ల వెంకటేశ్వర్లు, రాంబాబు, సమ్మయ్య, కృష్ణ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	దేవర పార్ట్ 1
వినోద	దేవర పార్ట్ 1
సాయిరాం	దేవర పార్ట్ 1
ఆదిత్య	దేవర పార్ట్ 1, మత్తు వదలరా 2
శ్రీనివాస	దేవర పార్ట్ 1, సత్యం సుందరం

\- ఖమ్మంగాంధీచౌక్

లక్ష్యసాధనకు ఇష్టపడి చదవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి రాజగోపాల్

నేలకొండపల్లి: విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరేందుకు ఇష్టపడి చదవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ సూచించారు. మండల కేంద్రంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, వాసవీ క్లబ్ సభ్యులు సీడ్ బాల్స్ తయారు చేస్తుండగా శనివారం జిల్లా జడ్జి పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే తొలుత లక్ష్యాన్ని ఎంచుకోవాలని, దాన్ని సాధించుకునేందుకు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ చదివితే ఫలితం వస్తుందని తెలిపారు. కాగా, ప్రకృతిలో వృక్ష సంపదతో పాటు అన్ని రకాల వనరులను రక్షించడాన్ని బాధ్యతగా భావించాలని సూచించారు. వాసవీ క్లబ్ ప్రతినిధులు రాధాకృష్ణ, వరప్రసాద్, రేగూరి హన్మంతరావు, దోసపాటి శేఖర్, రేగూరి వాసవి, పసుమర్తి శ్రీనివాస్, కొత్తా కరుణ, దోసపాటి కల్పన, మాటూరి సుబ్రహ్మణ్యం, శేషగిరిరావు, దోసపాటి అచ్యుతరామయ్య, ఎర్ర నాగేశ్వరరావు, కొత్తా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు ఎమ్మార్పీకే విక్రయించాలి



స్టాక్ వివరాలను పరిశీలిస్తున్న ఏడీఏ సరిత

ఖమ్మంరూరల్: ఎరువులు, పురుగుల మందులను ఎమ్మార్పీలకే విక్రయించాలని ఏడీఏ సరిత తెలిపారు. శనివారం మండలంలోని పల్లెగూడెంలోని ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. దుకాణంలో రైతులకు కనిపించే విధంగా ధరల పట్టిక ప్రదర్శించాలని, ఎప్పటికప్పుడు, స్టాక్ నిల్వలను రిజిస్టర్‌లో తప్పకుండా నమోదు చేయాలన్నారు. అంతేకాక ప్రతీ కొనుగోలుకు బిల్లులు ఇవ్వాలని, ఎమ్మార్పీ కంటే ఎక్కువగా అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతులు కూడా కొనుగోలు చేసిన దానికి బిల్లులు ఇవ్వకపోతే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం గోళ్లపాడు రైతు వేదికలో రైతు రుణమాఫీ కాని రైతులకు కుటుంబసభ్యుల నిర్ధారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఉమానగేష్, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని 33/11 కేవీ గాంధీచౌక్ సబ్‌స్టేషన్ 11 కేవీ శివాలయం రోడ్ ఫీడర్‌లో విద్యుత్ లైన్లకు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-1 సెక్షన్ ఏఈ ఎం మాళ్విక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎమ్మార్వో ఆఫీస్‌లైన్, కాల్వొడ్డు, బొక్కలగడ్డ, మోతీనగర్, కృష్ణసాయినగర్, పెద్దమ్మతల్లిగుడి, అభినవ్ స్కూల్, పంపింగ్‌వెల్ రోడ్, అంబేద్కర్ బొమ్మలైన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

నేడు 'గువ్వా గోరింకతో'..

ఖమ్మంగాంధీచౌక్: గాన గాంధర్వుడు ఎస్పీ బాల సుబ్రమణ్యం వర్ధంతిని పురస్కరించుకొని మొగిలి ఎంటర్‌టైన్‌మెంట్స్ వారి ఆధ్వర్యాన ఆదివారం సాయంత్రం 6 గంటలకు నగరంలోనిభక్తరామదాసు కళాక్షేత్రంలో 'గువ్వా గోరింకతో'కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ కన్వీనర్ కొదుమూరి రమేష్‌బాబు తెలిపారు. శనివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. బాల సుబ్రమణ్యంను స్మరిస్తూ నిర్వహించే ఈ కార్యక్రమాన్ని కళాకారులు, కళాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రముఖ కమేడియన్, యాంకర్ మొగిలి గుణకర్, గాయకులు వీవీ రెడ్డి, ఆర్గనైజర్ నాగసాయి, సింగర్ విసనపల్లి నగేష్, పేరం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుల నిర్మూలనకు పోరాడుదాం



మాట్లాడుతున్న శ్రీనివాస్

ఖమ్మంఅర్బన్: మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు స్థాపించిన సత్యశోధక సంస్థ ఏర్పడి 151 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కుల నిర్మూలకై పోరాటం చేయాలని శనివారం నగరంలోని 5వ డివిజన్‌లో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఖమ్మం టౌన్ కమిటీ ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మాస్‌లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. అట్టడుగువర్గాల వారికి ముఖ్యంగా మహిళలకు విద్యా, సాంఘిక హక్కులు, రాజకీయ చైతన్యం కలిగించాలనే ఉద్దేశంతో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి దంపతులు పాఠశాలను ఏర్పాటు చేసి నిరంతరం కృషి చేశారన్నారు. వారి త్యాగాల బాటలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ నాయకులు బొమ్మకంటి రమేష్, పావురాలు ఐలయ్య, శ్రీను, రాము, వీరయ్య, చంద్రం, శిల్పరాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యాన వచ్చే నెల 3న ఖమ్మంలో నిర్వహించే బహుజన బతుకమ్మ పోస్టర్లను శనివారం ఖమ్మంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరనారీ సావిత్రిబాయి పూలే జిల్లా అధ్యక్షురాలు పీఆర్ దేవి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా విమలక్క ఆధ్వర్యాన జరుగుతున్న ఈ బహుజన బతుకమ్మను ప్రతీ ఆడబిడ్డ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, మనీ, నాగలక్ష్మి, సత్యవతి, లక్ష్మణ్, నాగేశ్వరరావు, వెంకన్నగౌడ్, వెంకయ్య, సురేష్, రహీం, తదితరులు పాల్గొన్నారు.

'ఈడీ దాడులకు భయపడేది లేదు'

కామేపల్లి: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను జీర్ణించుకోలేని బీజేపీ రాజకీయంగా లబ్ధి పొందాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆస్తులపై ఈడీ దాడులు చేపిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ వేర్వేరు సమావేశాల్లో పేర్కొన్నారు. ఈమేరకు శనివారం కామేపల్లిలో నరసింహారెడ్డి, పండితాపురంలో మల్లిబాబు మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి ఎన్ని కుట్రలు పన్నినా వాటిని తిప్పి కొట్టేందుకు ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల ఆస్తులపై కాకుండా బీఆర్ఎస్ పాలనలో అక్రమంగా దోచుకున్న వారిపై దాడులు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ నరసింహానాయక్, మేకల మల్లిఖార్జున్‌రావు, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్రబాబు, శీలం పుల్లయ్య, మేకల మహేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం



మాట్లాడుతున్న ఆవుల అశోక్

ఖమ్మంమయూరిసెంటర్: ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారానే విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయని పీడీఎస్‌యూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఆవుల అశోక్ అన్నారు. పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభ నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం పీడీఎస్‌యూ పోరాడుతుందన్నారు. ఈ నెల 30న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో పీడీఎస్‌యూ వసంతాల వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంధ్య, శరత్, రాష్ట్ర కోశాధికారి సురేష్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కొర్లబోడుతండాలో స్వచ్ఛత హీ సేవా

రఘునాథపాలెం: మండలంలోని కొర్లబోడు తండాలో గల ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామ కార్యదర్శి రూపదేవి ఆధ్వర్యాన పలు రకాల పండ్ల మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మూర్తి, కేశవరావు, ఖమ్మం అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిన్నయ్య నాయక్, భూక్యా వేంగల్, భూక్యా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వీవీపాలెం సొసైటీకి అవార్డు



అవార్డు అందుకుంటున్న సొసైటీ చైర్మన్, సీఈఓ

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెం సహకార సంఘం జిల్లాలోనే ఉత్తమ సంఘంగా నిలిచింది. ఈమేరకు శనివారం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు సొసైటీ చైర్మన్ రావూరి సైదబాబు, సీఈఓ ఐతగాని తిరుపతిరావుకు అవార్డులు అందించి సన్మానించారు. సొసైటీ ద్వారా పంట రుణాలు, గోల్డ్ లోన్లు, పాత బకాయిల వసూళ్లు తదితర విభాగాల్లో ముందు నిలిపి మొత్తం రూ. 23 కోట్ల వరకు రుణాలు ఇవ్వడంతో పాటు లాకర్ సౌకర్యం, ఎరువులు అమ్మకం ద్వారా సంఘం రైతులకు సేవలను అందించినట్లు చైర్మన్ సైదబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వసంతరావు, డీసీఓ గంగాధర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ కార్యవర్గాల ఎన్నిక

కూసుమంచి/నేలకొండపల్లి/రఘునాథపాలెం/కామేపల్లి: పీఆర్టీయూ కూసుమంచి, నేలకొండపల్లి, రఘునాథపాలెం, కామేపల్లి మండలాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కూసుమంచి అధ్యక్ష, కార్యదర్శులుగా పి.నాగేశ్వరరావు, ఎస్.ఆంజనేయులు.. నేలకొండపల్లి అధ్యక్షుడిగా బోయిన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా తొర్తి సురేశ్.. రఘునాథపాలెం అధ్యక్షుడిగా గుర్రం కేశవరావు, ప్రధాన కార్యదర్శిగా తూమాటి సైదుబాబు.. కామేపల్లి అధ్యక్షుడిగా జి.రాములు, ప్రధాన కార్యదర్శిగా టి.వెంకన్నను ఎన్నుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో సంఘం బాధ్యులు వెంకటేశ్వర్లు, రంగారావు, కట్టా శేఖర్, జయమ్మ, రమణ, బి.సత్యనారాయణ, పి.మాధవరావు, బి.శ్రీనివాసరావు, రెహనాబేగం, మంగమ్మ, ఉషశ్రీ, వెంగళరావు, రమేశ్, వై.వెంకటేశ్వరరావు, టి.రత్నకుమార్ పాల్గొన్నారు.

పోషణ మాసోత్సవాలు



పోషణ మాసోత్సవంలో పాల్గొన్న అధికారులు

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఐసీడీఎస్ సీడీపీఓ సరస్వతి ఆధ్వర్యాన పోషణ మాసోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్, ఎంపీడీఓ సిలార్‌సాహెబ్‌లు పాల్గొని గర్భిణులు, బాలింతలకు తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగిన ఆహారం తయారు చేసుకునే విధానంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఏసీడీపీఓ ఉదయశ్రీ, సూపర్‌వైజర్లు సావిత్రి, లక్ష్మి, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి

తిరుమలాయపాలెం: గుర్రం జాషువా జయంతి ఉత్సవాలను శనివారం వివిధ పార్టీల ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాషువా చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వివక్షను ఎదిరించి విశ్వకవిగా ఎదిగిన గుర్రం జాషువా జీవితం అణగారిన, అట్టడుగు వర్గాలకు ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగ్గిళ్ల అశోక్, మట్టే నాగేశ్వరరావు, పల్లెల పెద్దరాములు, గంట వీరయ్య, గుగ్గిళ్ళ అంబేద్కర్, పోలేపొంగు రాంగోపాల్, కొమ్ము పూలే కొమ్ము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాల్లో తోడుండేది కమ్యూనిస్టులే..



సమావేశంలో మాట్లాడుతున్న బషీరుద్దీన్

తిరుమలాయపాలెం: ప్రజలకు ఏ కష్టం వచ్చినా అన్నివేళలా తోడుంది ఆదుకునేది కమ్యూనిస్టులు మాత్రమేనని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు షేక్ బషీరుద్దీన్ అన్నారు. మండలంలోని జూపెడలో శనివారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం ఉన్నా.. లేకపోయినా ప్రజలను అంటిపెట్టుకొని ఉంటుండడంతో ప్రపంచవ్యాప్తంగా వామపక్ష పార్టీలకు ఆదరణ లభిస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో మరిన్ని పోరాటాలు చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా కోట ఉపేందర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి శ్రీను, నాయకులు తుశ్లారి నాగేశ్వరావు, దిండు మంగపతి, బింగి రమేష్, అయోధ్య, కోట శ్రీనివాస్‌రెడ్డి, భిక్షంరెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు భరోసా..



ఖమ్మంఅర్బన్: నిత్యావసరాల కిట్లను అందిస్తున్న కార్పొరేటర్ సైదులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు



ఖమ్మంగాంధీచౌక్: జర్నలిస్టులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు



ఖమ్మం సహకారనగర్: సౌండ్ సిస్టమ్ అందిస్తున్న ఎస్‌బీఐటీ చైర్మన్ గుండాల కృష్ణ

- ఖమ్మంఅర్బన్: మున్నేరు వరద బాధితులకు హైదరాబాద్‌లోని టెక్ మహేంద్ర సాఫ్ట్‌వేర్ కంపెనీ ఉద్యోగులు రూ.వెయ్యి విలుగ గల నిత్యావసర కిట్లను అందించగా.. 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు ద్వారా 8వ, 46వ డివిజన్ల పరిధిలోని 300 మందికి శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో పాటు కాంగ్రెస్ నాయకుడు బాణాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.
- ఖమ్మంగాంధీచౌక్: మున్నేరు వరద ముంపు బాధిత 21 మంది జర్నలిస్టులకు శనివారం ఖమ్మంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం నిత్యావసరాలను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, కార్యదర్శి గెల్లా శ్రీనివాసరావు, కోశాధికారి గోవిందరావు, డాక్టర్ డీపీసీరావు, విశ్వేశ్వరరావు, నాగేశ్వరరావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- ఖమ్మం సహకారనగర్: నగరంలోని నయాబజార్ పాఠశాలకు ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాల, ఎన్నారై సంస్థ ఆప్టా సంయుక్త ఆధ్వర్యాన సౌండ్ సిస్టమ్తో పాటు 300 మంది విద్యార్థులకు దుప్పట్లు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, నయాబజార్ ప్రిన్సిపాల్ సుధారాణి, ఆప్టా బాధ్యులు త్రినాథ్ ముద్రగడ, గ్లోబల్ ఆపరేషన్స్ చైర్మన్ మధు పులి, ఖమ్మం ఇన్‌చార్జ్ కార్తీక్, అకాడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, శివప్రసాద్, ప్రవీణ్‌కుమార్, ఎన్.శ్రీనివాసరావు, జె.రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఖమ్మంఅర్బన్: నగరంలోని ఎనిమిది డివిజన్ల పరిధిలో మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను కార్పొరేటర్లు లకావత్ సైదులు శనివారం ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరుగురి లబ్ధిదారులకు చెక్కులు మంజూరు కాగా నేరుగా లబ్ధిదారుడికే అందించారు.

ఎంబీఏ ఫలితాల్లో 'డేర్' విద్యార్థుల హవా

ఖమ్మంరూరల్: ఇటీవల జేఎన్‌టీయూహెచ్ ప్రకటించిన ఎంబీఏ నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో డేర్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ తెలిపారు. వివిధ విభాగాల్లో షేక్.అయేషా, ఎంపీ.సోఫియా, మౌనిక, టి. శ్రీనివాస్, పి. శ్రీకాంత్, షేక్.అఫ్రిన్, రాజేశ్వరి, గాయత్రి, ఎ.చంద్రు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, అకడమిక్ ఇన్‌చార్జ్ డాక్టర్ శిరీష, ప్లేస్‌మెంట్ అధికారి సతీష్, కోఆర్డినేటర్ రమ్యశ్రీ,, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో 'స్మార్ట్ కిడ్జ్' ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: నగరంలోని మౌంట్ ఫోర్ట్ హై స్కూల్లో ఆల్ భారత్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన కరాటే పోటీల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించినట్లు స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్యలు తెలిపారు. శనివారం పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. అభయ్ కృష్ణ, వర్షిత్, యక్షిత్, శ్రీ తన్వి, నిరూప, రిషాన్ జాదవ్, మనీష్, ఆధ్య, ధన్విశ్రీ సాత్విక్, యశస్విని, కీర్తన శ్రియ, దీపక్, పునర్వి తదితరులు పలు విభాగాల్లో సత్తా చాటారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఎర్ర నరేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న బ్లూమింగ్‌మైండ్స్ పాఠశాల కరస్పాండెంట్ అశోక్‌రెడ్డి, తదితరులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని బల్లేపల్లిలో గల బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చాటి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పి.అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు శనివారం విద్యార్థులను పాఠశాలలో అభినందించారు. భార్గవి, రుత్విక్‌సాయినాయక్, వి.లాస్య, ఎస్.భార్గవి, ఎస్.గౌతమ్, విష్ణు, మహేందర్, దినేష్, శాంతినికేతన్, రోహిత్‌కుమార్‌లు, ఆనంద్‌లు ఎంపికైన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, పీఈటీ తదితరులు ఉన్నారు. అలాగే రఘునాథపాలెం మండలం కోయచలక పాఠశాలకు చెందిన నందిని, ద్రాక్షాయిని, తేజస్విని, చరణ్, అంకిత, కారుణ్యలు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం శిరీష తెలిపారు.

ఓటర్ల తుది జాబితా విడుదల

నేలకొండపల్లి: మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను అధికారులు శనివారం విడుదల చేశారు. మండలంలో మొత్తం 49,159 ఓట్లు ఉండగా.. ఇందులో 23,525మంది పురుషులు, 25,633 మంది మహిళలు, ఇతరులు ఒకరు ఉన్నారు. 32 గ్రామపంచాయతీలు, 300 వార్డుల వారీగా విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ ఎం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివలు పర్యవేక్షించారు.

ముందస్తు బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ ఆడుతున్న స్కూల్ చైర్‌పర్సన్ నిషితశర్మ

ఖమ్మంక్రైం: నగరంలోని శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు సందడిగా సాగాయి. సంప్రదాయ వస్త్రాలు ధరించిన విద్యార్థినులు పూలతో బతుకమ్మ పేర్చి ఆడిపాడారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్‌పర్సన్, సీపీ సతీమణి నిషితశర్మ పాల్గొని దసరా, బతుకమ్మల ప్రాముఖ్యతను విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రాజు తదితరులు పాల్గొన్నారు.